లింగమూర్తి(ఫైల్)

భనేశ్ (ఫైల్)


హర్షవర్ధన్ (ఫైల్)

ముగ్గురిని బలిగొన్న రోడ్డు ప్రమాదాలు

- గజ్వేల్‌లో మామ-అల్లుళ్లు, మంథనిలో విద్యార్థి దుర్మరణం
- మరొకరికి తీవ్ర గాయాలు

జ్యోతినగర్, ఫిబ్రవరి 7: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఎన్టీపీసీలోని మూడో డివిజన్ న్యూపోరట్‌పల్లికి చెందిన మెరుగు లింగమూర్తి(48), ముష్కే బినేశ్ (28) మృతిచెందగా, మెరుగు మహేశ్ తీవ్రంగా గాయపడ్డాడు. వివరాలిలా ఉన్నాయి. ఎన్టీపీసీ న్యూపోరట్‌పల్లికి చెందిన మెరుగు లింగమూర్తి, అతని సోదరుడు మెరుగు మహేశ్, మేనల్లుడు బినేశ్ గురువారం రాత్రి స్విఫ్ట్ డిజైర్ కారులో హైదరాబాద్‌కు బయలుదేరారు. గజ్వేల్ రాజీవ్ రహదారి వద్ద శుక్రవారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో రోడ్డుపై ఆగి ఉన్న లారీని కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో లింగమూర్తి, అతని అల్లుడు బినేశ్ అక్కడిక్కడే మృతి చెందారు. లింగమూర్తి సోదరుడు మహేశ్ తీవ్రంగా గాయపడ్డాడు. పరిస్థితి విషమంగా ఉండడంతో 108 సిబ్బంది గజ్వేల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అనంతరం అక్కడి నుంచి హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. కారు డ్రైవర్ ప్రణయ్ సాగర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. లింగమూర్తి స్థానికంగా పెయింటర్, కాంగ్రెస్ నాయకుడు. ఇతనికి భార్య భూలక్ష్మి, కొడుకు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. బినేశ్ ఎన్టీపీసీ ప్లాంటులో కాంట్రాక్ట్ కింద సేఫ్టీ సూపర్‌వైజర్‌గా పని చేసున్నాడు. ఒకే కుటుంబానికి చెందిన మామ, అల్లుడు మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. సాయంత్రం మృతదేహాలు ఇంటికి రాగా, న్యూపోరట్ పల్లిలో విషాద చాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మృతదేహాల వద్ద నివాళులర్పించారు.

మంథనిలో ఇంటర్ విద్యార్థి

మంథని, ఫిబ్రవరి 7: బోలేరో, ట్రాక్టర్ ఢీ కొట్టిన ప్రమాదంలో ఇంటర్ విద్యార్థి మృతి చెందిన సంఘటన మంథనిలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. మంథని మున్సిపల్ పరిధిలోని బోయినిపేటకు చెందిన మిర్యాల స్వరూప రాజు దంపతుల కుమారుడు హర్షవర్ధన్ (17) ముత్తారం మండలం దర్యాపూర్ మోడల్ స్కూల్‌లో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నాడు. హర్షవర్ధన్ బైక్‌పై గంగాపురి నుంచి మంథని వైపు వస్తుండగా రైస్ మిల్ సమీపంలో మంథని నుంచి పెద్దపల్లి వైపు వస్తున్న బోలెరో వాహనం బైక్‌ను ఢీ కొట్టింది. దీంతో హర్షవర్ధన్ వెనుక నుంచి వస్తున్న ట్రాక్టర్‌కు తల తగిలి కింద పడి పోయాడు. స్థానికుల సమాచారంతో 108 సిబ్బందితో క్షతగాత్రుడిని మంథని ప్రభుత్వ దవాఖానకు తీసుకు రాగా వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు ధ్రువీకరించారు. హర్షవర్ధన్ కుటుంబ సభ్యులంతా ఓ శుభకార్యం కోసం కరీంనగర్ వెళ్లగా విషయం తెలియడంతో హుటాహుటిన వెనుతిరిగారు. స్వరూప-రాజు దంపతులకు ఇద్దరు కూతుళ్లు, కుమారుడు. కొడుకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారు రోదించిన తీరు అందరినీ ఎంతగానో కలిచి వేసింది. కాగా ప్రమాదానికి కారణమైన బోలెరో, ట్రాక్టర్‌ను పోలీసులు స్టేషన్ తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళా కండక్టర్‌పై యువకుల దౌర్జన్యం

రామగిరి, ఫిబ్రవరి 7: గుండారానికి చెందిన ఇద్దరు యువకులు మద్యం మత్తులో హంగామా చేశారు. కారును వేగంగా నడపడమే గాకుండా, ఆర్టీసీ బస్సుకు అడ్డం తిరిగి అందులో ఉన్న మహిళా కండక్టర్ పట్ల దురుసుగా ప్రవర్తించారు. ఆ యువకులపై రామగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గుండారానికి చెందిన రాచకొండ రవి, మోతె రాజయ్య గురువారం రాత్రి 9 గంటల ప్రాంతంలో అతిగా మద్యం తాగారు. ఆ మత్తులో కారు వేగంగా డ్రైవ్ చేస్తూ సెంటినరీకాలనీకి వస్తున్నారు. అదే సమయంలో కరీంనగర్ నుంచి ప్రయాణికులతో మంథని వైపు వస్తున్న ఆర్టీసీ బస్సుకు కారును అడ్డంగా పెట్టారు. అక్కడితో ఆగకుండా ఆ బస్సులో ఉన్న మహిళా కండక్టర్‌తో దురుసుగా ప్రవర్తిస్తూ వాగ్వాదానికి దిగారు. స్థానికులు, ప్రయాణికులు ఆ యువకులను అదుపు చేశారు. కండక్టర్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ చంద్రకుమార్ విచారణ జరిపి ఆ యువకులపై కేసు నమోదు చేసి కారును సీజ్ చేసినట్లు తెలిపారు.

కిషన్‌సేట్ మృతి వ్యాపార వర్గానికి తీరని లోటు

ధర్మారం,ఫిబ్రవరి7: మండల కేంద్రానికి చెందిన జిడ్డిగి కిషన్ (82) మరణించడంతో వ్యాపార వర్గంలో తీరని లోటు ఏర్పడింది. ఆయనను అందరు కిషన్ సేట్ అని సంబోధించేవారు. కిషన్ హఠాన్మరణం అతని కుటుంబ సభ్యులతో పాటు ఆర్యవైశ్య సంఘంలో తీవ్ర విషాదం ఏర్పడింది. పాలకుర్తి మండలం కుక్కలగూడూరు నుంచి వ్యాపారం నుంచి కిషన్ కుటుంబం 1982లో ధర్మారానికి వచ్చింది. ఇక్కడ కిరాణ షాపు, ఎరువులు, ఐరన్ దుకాణాన్ని ప్రారంభించారు. ఈ వ్యాపారాలతో ఆయన రైతులకు చేరువయ్యారు. ఆయన హఠాన్మరణంతో బాధిత కుటుంబాన్ని వివిధ పార్టీల నేతలు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పరామర్శిస్తున్నారు. శనివారం ధర్మారంలోని తమ స్వగృహంలో పెద్దకర్మ నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా బాలాజీ ఫర్టిలైజర్ దుకాణం వద్ద ప్రజల కోసం ప్రత్యేకంగా అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నూతనంగా నిర్మించిన మ్యాన్‌వే గది

మ్యాన్‌వే ప్రారంభమయ్యేదెన్నడో?

యైటింక్లయిన్‌కాలనీ, ఫిబ్రవరి 7 : ఆర్జీ-2 ఏరియాలోని ఓసీపీ-3 ప్రాజెక్టులోని సింగరేణిలోనే అతి పెద్ద మెగా ప్రాజెక్టుగా యాజమాన్యం గుర్తించింది. అందు అనుగుణంగా ప్రాజెక్టును ప్రతియేడు ఉత్పత్తికి అనుగుణంగా విస్తరింపజేస్తున్నది. ఇందులో భాగంగానే గతంలో కృషి భవన్‌లో ఉన్న వివిధ విభాగాలను ప్రాజెక్టుకు విస్తరణకు అనుగుణంగా నూతన భవనాలను ఏర్పాటు చేస్తోంది. ప్రాజెక్టులోని బేస్‌వర్క్‌షాప్‌లో పని చేస్తున్న కార్మికులు మస్టర్లు పడడానికి మెయింటెన్స్ సెక్షన్ నందు గల మ్యాన్‌వే వద్ద ప్రతి రోజు మస్టరు పడి రావడం ఇబ్బందిగా ఉంది. దీంతో కార్మికులు అధికారుల దృష్టికి తీసుకోపోవడంతో గడిచిన మూడు నెలల క్రితం సుమారు రూ. రెండు లక్షల రూపాయలు వెచ్చించి శాశ్వాత షెడ్డును నిర్మించారు. నిర్మించి నెలలు గడుస్తున్నా గానీ ప్రాజెక్టు అధికారులు దానిని ప్రారంభించడానికి ముహూర్తం దొరకక ప్రారంభించడం లేదని కార్మికులు మాట్లాడుకుంటున్నారు. కార్మికుల సౌకర్యార్థం రూ. లక్షలు వెచ్చించి నిర్మించిన మ్యాన్‌వేను ప్రారంభించి మనుగడలోకి తీసుకరావాలని కార్మికులు కోరుకుంటున్నారు.

సమస్యలపై వినతి

రామగిరి, ఫిబ్రవరి 7: సింగరేణి రిటైర్డ్ కార్మికుల పెన్షన్, వైద్యం తదితర సమస్యలపై యాజమాన్యంపై ఒత్తిడి తీసుకవచ్చి పరిష్కరించేందుకు కృషి చేయాలని రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు కోరారు. ఈమేరకు బీఎంఎస్ అనుబంధ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ కార్యదర్శి రమాకాంత్, బీఎంఎస్ అధ్యక్షుడుయాదగిరి సత్తయ్యలను కలిసి వినతి పత్రం అందజేశారు. 30 నుంచి 40 యేళ్లు సింగరేణిలో పని చేసి ఉద్యోగ విరమణ అనంతరం చాలీచాలని పెన్షన్‌తో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని, వైద్య సదుపాయం సక్రమంగా అందడం లేదని వాపోయారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు గౌతం శంకరయ్య, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వేగోలపు మల్లయ్య, సంయుక్త కార్యదర్శి తోట మొండయ్య, రాజమ్మయ్య, కొండ సమ్మయ్య, ప్రతాపరెడ్డి, ఐలయ్య, రాజేశం, రాజయ్య, సంపత్‌కుమార్, పోశం పాల్గొన్నారు.

రేషన్ బియ్యం దందాపై నజర్!

- 'నమస్తే' కథనంపై పోస్టుమార్టం
- వివిధ శాఖల్లో సిబ్బందికి నెలవారీగా మామూళ్లుపై ఆరా

కోల్‌సిటీ, ఫిబ్రవరి 7: రామగుండం పారిశ్రామిక ప్రాంతం కేంద్రంగా జరుగుతున్న రేషన్ బియ్యం దందాపై ఉన్నతాధికారులు దృష్టి సారించారు. ఈనెల 9న నమస్తే తెలంగాణ దినపత్రికలో 'చౌక బియ్యం మింగుతున్న రేషన్ మాఫియా' శీర్షికన ప్రచురితమైన కథనం వివిధ శాఖలు, మాఫియా ముఠా సభ్యుల్లో కలకలం రేపింది. రామగుండం నుంచి మహారాష్ట్రకు నెలనెలా టన్నుల కొద్దీ బియ్యంను రీ సైక్లిం గ్ చేసి తరలిస్తున్న ఈ వ్యవహారంపై టాస్క్‌ఫోర్స్, రెవెన్యూ శాఖల్లోనే ఎక్కువ మొత్తం లో సిబ్బందికి మామూ ళ్లు వెళ్తున్నట్లు బాహాటంగా చర్చ జరుగుతున్నది. ఈ వ్యవహారంపై స్థానిక ఎస్‌బీ అధికారులు ఇంటెలిజెన్స్ వర్గాలకు సమాచారం కూడా అందించే పనిలో పడ్డట్లు తెలిసింది. ఈ మాఫియాలో ఎవరెవరు ఉన్నారు..? మామూళ్లు నెల నెల పంపుతున్న మార్గాలపై ఆరా తీస్తున్నారు. పారిశ్రామిక ప్రాంతంలోని రేషన్ దుకాణాలను తనిఖీ చేసేందుకు హైదరాబాద్ నుంచి విజిలెన్స్ అధికారుల బృందం వస్తున్నట్లు ముందుగా సమాచారం డీలర్లకు అందించడంలో రెవెన్యూ శాఖలోని కొంత మంది సిబ్బంది ముఖ్య పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తున్నది. ఆ సమాచారం అందుకున్న డీలర్లు అప్పటికప్పుడు రేషన్ షాపులను మూసివేసి తమ సెల్‌ఫోన్లను స్విచ్ఛాఫ్ చేసి జారుకుంటున్నారు. దీంతో రేషన్ దుకాణాల తనిఖీకి వచ్చిన విజిలెన్స్ అధికారులు ఉద యం నుంచి సాయంత్రం వరకు నగరంలో కలియతిరిగి చేసేదేమి లేక ఫిర్యాదులు వచ్చి అనుమానం ఉన్న షాపులను సీజ్ వేసి వెళ్తున్నారు. తర్వాత అధికారులకు మామూళ్లు వెళ్లాక మళ్లీ దుకాణాలు తెరుచుకోవడం పరిపాటిగా వస్తున్నది. హైదరాబాద్ నుంచి విజిలెన్స్ అధికారులు వచ్చే సమాచారం ఎవరు లీక్ చేస్తున్నారు..? అన్న దానిపై కూడా ఆరా తీస్తున్నట్లు తెలిసింది. డీలర్ల నుంచి ఎవరెవరికి బియ్యం తరలిస్తున్నారు..? ఎక్కడ రీ సైక్లింగ్ చేసి సంచులను మారుస్తున్నారు..? గుట్టుగా బయటకు రాకుండా సాగడానికి ఎవరెవరికి చేతులు తడుపుతున్నారు..? మొత్తంగా ఈ మాఫియాకు ఎవరు ప్రధాన సూత్రధారి..? అనే కోణంలో విచారణ జరుగుతుండటంతో అక్రమార్కుల్లో ఆందోళన మొదలైనట్లు తెలుస్తోంది.

10న నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

పెద్దపల్లి, ఫిబ్రవరి7: జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈనెల 10న జిల్లాలోని అంగన్ వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో 1 -19ఏళ్ల లోపు పిల్లందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయనున్నట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ అన్న ప్రసన్నకుమారి తెలిపారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్ శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. జాతీయ అనీమియా ముక్త్ భారత్‌లో భాగంగా జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహిసున్నట్లు వెల్లడించారు. ఒకవేళ పిల్లలు తీవ్ర జ్వరం, అనారోగ్యంతో ఉన్న వారు తిరిగి కోలుకున్న తర్వాత ఈనెల 17 ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తామని తెలిపారు. జిల్లాలోని అంగన్ వాడీ కేంద్రాలు 706, ప్రభుత్వ పాఠశాలలు 534, ప్రైవేట్ పాఠశాలలు 161, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 40, 13 ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో 1454 కేంద్రాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. 495 మంది ఆశ కార్యకర్తలు, 681 మంది అంగన్ వాడీ టీచర్లు, 748 మంది నోడల్ టీచర్లు విధుల్లో పాల్గొని ఈ మాత్రలు పంపిణీ చేయనున్నారని వివరించారు.

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి 7: ఈ నెల10న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో వైద్య సిబ్బంది, అంగన్ వాడీ సిబ్బందికి ముందస్తుగా అవగాహన సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో తప్పని సరిగా పిల్లలకు ఈ మాత్రలు వేయించాలని సూచించారు. ఇక్కడ వైద్య సిబ్బంది ఉన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

- మూలసాలలో పగలూ వెలుగుతున్న వీధి దీపాలు

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 7: పెద్దపల్లి మండలం మూలసాలలోని ప్రధాన రహదారుల్లోని విద్యుత్ తీగలు చెట్లను తాకుతూ ప్రమాదకరంగా మారాయి. ఇక ఇక్కడి అధికారుల నిర్లక్ష్య కారణంగా పగలూ వీధి దీపాలు వెలుగుతున్నాయి. ఈ గ్రామం మీదుగా ఓదెల, కాల్వరాంపూర్ మండలాలతో పాటు జమ్మికుంటకు రాకపోకలతో రద్దీగా ఉంటుంది. గ్రామ ప్రవేశంలోనే హుస్సేన్‌మియావాగు వెంట ఆనుకొని ఇండ్ల పరిసరాల్లో ప్రధాన రహదారి వెంట ఉన్న విద్యుత్ స్తంభాలకు అమర్చిన వీధి దీపాలు పట్టపగలే వెలుగుతున్నాయి. ఇక కరెంటు స్తంభం తీగలు పక్కనే ఉన్న చింతచెట్టు కొమ్మలు తాకుతున్నాయి. కొమ్మలు కాస్త కదిలితే కరెంటు పోయే పరిస్థితి దాపురించింది. ప్రమాదం పొంచి ఉన్నా అధికారులు మాత్రం అటువైపు చూడడం లేదు. విద్యుత్ శాఖ అధికారుల పని తీరుకు ఇక్కడి పరిస్థితులు అద్దం పడుతున్నాయని స్థానికుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

చెట్టు కొమ్మలను తాకుతున్న విద్యుత్ తీగలు

ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటారో లేదా ఎవరి ప్రాణాలకైనా ముప్పు సంభవిస్తేనే వాటి గురించి ఆలోచిస్తారో వేచి చూడాలి మరి.

వారంలోగా రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారెంటీలు సమర్పించాలి

పెద్దపల్లి, ఫిబ్రవరి7: వానకాలం మార్కెటింగ్ సీజన్ సంబంధించి ధాన్యం కేటాయింపులకు బ్యాంకు గ్యారెంటీలను వారంలోగా సమర్పించాలని అదనపు కలెక్టర్ దాసరి వేణు రైస్ మిల్లర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ధాన్యం కేటాయింపు, బ్యాంకు గ్యారంటీ సమర్పణపై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. 2024 -25 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ సంబంధించి ధాన్యం కేటాయింపు కోసం 125 మంది రైస్ మిల్లర్లలో 15 మంది మాత్రమే బ్యాంకు గ్యారంటీలు సమర్పించారని, మిగిలిన వారు వారంలోగా సమర్పించాలని సూచించారు. బ్యాంకు గ్యారంటీల జారీ అంశంలో వివిధ బ్యాంకుల్లో ఆలస్యం అవుతుందని రైస్ మిల్లర్లు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా, బ్యాంకు గ్యారంటీల జారీ విషయంలో ఎటువంటి ఆలస్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ లీడ్ బ్యాంకు మేనేజర్‌ను ఆదేశించారు. సమావేశంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ మోటర్ల చోరీలపై అప్రమత్తంగా ఉండాలి

- గోదావరిఖని టూటౌన్ ఎస్ఐ సురేశ్

యైటింక్లయిన్‌కాలనీ, ఫిబ్రవరి7 : విద్యుత్ మోటర్ల చోరీలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని గోదావరిఖని టూటౌన్ ఎస్సై సురేశ్ తెలిపారు. రామగిరి మండలం సుందిల్ల పంచాయతీ ఆవరణలో శుక్రవారం విద్యుత్‌శాఖ ఏఈ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. గ్రామ శివారులో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపించినా వెంటనే 100డయల్‌కి లేదా పోలీస్ స్టేషన్‌కి సమాచారం అందించాలన్నారు. రైతులందరూ కలిసికట్టుగా రాత్రి పూట వ్యవసాయ బావుల వద్ద గస్తీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇక్కడ లైన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, లైన్‌మెన్ రాజేందర్ పాల్గొన్నారు.

ట్రస్మా కన్వీనర్‌గా రామచంద్రారెడ్డి

గోదావరిఖని, ఫిబ్రవరి 7: ట్రస్మా రాష్ట్ర కన్వీనర్‌గా ఆరుకాల రామచంద్రారెడ్డి నియమితులయ్యారు. రామచంద్రారెడ్డికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించడంపై కందిరవీందర్‌రెడ్డి జిల్లా పక్షాన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి అనిల్ కుమార్, సలహాదారుడు కడారి అనంతరెడ్డికి రాష్ట్ర ఉపాధ్యాక్షుడు బంధారపు యాదగిరి గౌడ్, జిల్లా, రామగుండం కార్పొరేషన్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

19న అరుణాచలం క్షేత్రానికి ప్రత్యేక బస్సు

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 7: మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 19న గోదావరిఖని డిపో నుంచి తమిళనాడులోని అరుణాచలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సును ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ నాగ భూషణం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. 19న సాయంత్రం 3గంటలకు గోదావరిఖని నుంచి కరీంనగర్ మీదుగా బయలుదేరు ఈ ప్రత్యేక బస్సు భక్తులకు దారిపొడవులోని ప్రముఖ పుణ్యక్షేత్రాల దర్శనం ఉంటుందన్నారు. బస్సు చార్జీలు పెద్దలకు రూ. 4850, పిల్లలకు 4,100, కరీంనగర్ నుంచి పెద్దలకు 4,500, పిల్లలకు 3,800గా పేర్కొన్నారు. ముందస్తు రిజర్వేషన్, వివరాలకు 70135 04982, 7989847927లలో సంప్రదించాలని సూచించారు.

న్యాయవాదులతో అల్పోర్స్ అధినేత నరేందర్‌రెడ్డి

అడ్వొకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుకు కృషి

సుల్తానాబాద్, ఫిబ్రవరి 7 : న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తాను కట్టుబడి ఉంటానని కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సుల్తానాబాద్‌లోని బార్ అసోసియేషన్ న్యాయవాదులు, ఓ ప్రైవేట్ స్కూల్ పట్టభద్రులను కలిసి తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. న్యాయవాదుల చిరకాల వాంచఅయిన అడ్వొకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుకు తన వంతుగా కృషి చేస్తానన్నారు. నాలుగు

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి

నెలల పర్యటనలో చాల సమస్యలు తన దృష్టికి వచ్చాయన్నారు. ఆయా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తాను రాజకీయాలు చేయడానికి ఎమ్మెల్సీగా పోటీ చేయడం లేదని, కేవలం నిరుద్యోగులు, యువతకు అండగా ఉండేందుకే తాను రాజకీయాల్లోకి వస్తున్నట్లు వెల్లడించారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇక్కడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, జోగుల రమేష్, న్యాయవాదులు,పట్టభద్రులు పాల్గొన్నారు.

పశు పోషణతో రైతులకు లాభాలు

పాల రైతులను సన్మానిస్తున్న పశువైద్య సిబ్బంది

ఓదెల, ఫిబ్రవరి 7: రైతులు వ్యవసాయంతో పాటు పశు పోషణ చేపడితే మంచి లాభాలు ఉంటాయని పశువైద్యాధికారి మల్లేశం తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సూపర్‌వైజర్ రాఘవ ఆధ్వర్యంలో పిట్టల ఎల్లయ్యపల్లెలో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరం, కృత్రిమ గర్భధారణ ద్వారా జన్మించిన దూడల ప్రదర్శన నిర్వహించారు. పశువులకు నట్టల నివారణ మందు తాగించారు. అధిక పాల ఉత్పత్తిదారులు మారం పోచాలు, బండి శ్రీధర్‌లను సన్మానించారు. ప్రభుత్వం కల్పిస్తున్న కిసాన్ క్రెడిట్ కార్డులకు దరఖాస్తు చేసుకోవడానికి మండల పశువైద్యశాలలో ఫారాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఫారంతో పాటు ఆధార్, బ్యాంక్ పాస్ బుక్కు జిరాక్స్, ఫొటో ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో గోపాల మిత్రులు శ్రీపతి మహేశ్‌గౌడ్, గోపతి ప్రవీణ్, ఓదెలు, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విన్యాసాలు

జూలపల్లి, ఫిబ్రవరి 7 : జూలపల్లిలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల కరాటే విన్యాసాలు బాగా ఆకట్టుకున్నాయి. కరాటే మాస్టర్ సంకెండ్ల లక్ష్మణ్ ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఈ క్రమంలో ఇక్కడ విద్యార్థుల చేతులపై కరాటే మాస్టర్ ద్విచక్ర వాహనం నడిపి ఆత్మవిశ్వాసం నింపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం లచ్చయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గౌరవ వందనం స్వీకరిస్తున్న సీపీ శ్రీనివాస్

పోలీసు శాఖలో ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగం కీలకం

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 7: పోలీసు శాఖలో ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగం పాత్ర కీలకమని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. రామగుండం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో శుక్రవారం నిర్వహించిన సాయుధ బలగాల డీ మొబిలైజేషన్ ముగింపు పరేడ్‌కు సీపీ హాజరయ్యారు. కవాతు ప్రాంగణం సెల్యూట్ బేస్ శిలఫలకాన్ని సీపీ ఆవిష్కరించారు. అనంతరం హెడ్‌క్వార్టర్‌లో నూతనంగా పునరుద్ధరించిన ఆర్మ్‌డ్ అధికారుల కార్యాలయాలు, సిబ్బంది బ్యారక్, పోలీసు వాహనాల వాటర్ సర్వీసింగ్ సెంటర్ పాయింట్‌ను ప్రారంభించి మాట్లాడారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలు ఈ మొబిలైజేషన్ ద్వారా మరోసారి గుర్తు చేసుకునే అవకాశం కలుగుతుందన్నారు. ముందుగా సీపీ ఆర్మ్‌డ్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఐదు ప్లాటూన్లతో ఏర్పాటు చేసిన ఈ పరేడ్‌కు ఆర్ఐ అడ్మిన్ దామోదర్ ప్లాటూ న్ కమాండెంట్‌గా వ్యవహరించారు. డీసీపీలు చేతన, భాస్కర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచీ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ రమేశ్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏవో శ్రీనివాస్, ఆర్ఐ దామోదర్, వామనమూర్తి, మల్లేశం, సంపత్, సీఐలు, ఎస్ఐలు ఉన్నారు.

మారుపేర్ల బాధితుల సమస్యను పరిష్కరించండి

గోదావరిఖని, ఫిబ్రవరి 7: సింగరేణిలో మారుపేర్లు, విజిలెన్స్ బాధితుల సమస్యను పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. మారుపేర్ల బాధితులు చేపట్టిన పాదయాత్ర శుక్రవారం కొత్తగూడెంకు చేరింది. ముగింపు సందర్భంగా కొత్తగూడెంలోని సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు బాధితులు చేపట్టిన ధర్నాకు ఏఐటీయూసీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చాల కోరుతూ బాధితుల పక్షాన అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కేంద్ర ఉపాధ్యక్షుడు వంగ వెంకట్, సీనియర్ నాయకులు డీ శేషయ్య, వీరాస్వామి, తదితరులు ఉన్నారు.

యంత్రాల పని గంటలు పెంచాలి

ఓసీపీ-1లో నూతన క్రేన్‌ను ప్రారంభిస్తున్న ఆర్జీ-3 జీఎం

యైటింక్లయిన్‌కాలనీ, ఫిబ్రవరి 7 : ఓవర్‌బర్డెన్ (ఓబీ) ఉత్పత్తికి అనుగుణంగా యంత్రాల పని గంటలు పెంచుతూ లక్ష్యాలు సాధించాలని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు అన్నారు. ఓసీపీ-1 ప్రాజెక్టులో ఇండియా లిమిటెడ్ కంపెనీ కొనుగోలు చేసిన 40టన్నుల సామర్థ్యం గల నూతన క్రేన్‌ను శుక్రవారం ప్రారంభించారు.సుమారు రూ. 1.73 కోట్ల వ్యయంతో ఇండియా కంపెనీ క్రేన్‌ను కొనుగోలు చేసిందని తెలిపారు. ఉత్పత్తి క్రమంలో భారీ యంత్రాల రక్షణపై ఉద్యోగులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్మిక సంఘాల నాయకులు ఎం రాంచంద్రారెడ్డి, శ్రీనివాస్ రావు, ఇంజినీర్ వైవీ శేఖర్‌బాబు, పీవో రాజశేఖర్, ఇంజినీర్ ఉదయ్ భాస్కర్, మేనేజర్ ఉదయ్ హరిజన్ పాల్గొన్నారు.

ఓసీపీ-2లో

రామగిరి, ఫిబ్రవరి 7: ఓసీపీ-2లో ట్రాక్టర్ ఇండియా లిమిటెడ్ కంపెనీకి చెందిన 40 టన్నుల సామర్థ్యం గల సుమారు భారీ క్రేన్ యంత